నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
08.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

పాఠశాలల్లో కృత్రిమ మేధ

పిల్లలకు బాల్య దశ నుంచే అలవర్చాల్సిన అంశాలపై విద్యా శాఖ దృష్టి సారించింది. ఈసారి ఆర్థిక అంశాలు, కృత్రిమ మేధ, కోడింగ్‌పై బోధించనున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను కేంద్ర విద్యా శాఖ ఆధ్వర్యంలోని సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ ఆమోదిత మండలి అంగీకరించింది. ప్రభుత్వ తాజా నిర్ణయం ప్రకారం తెలంగాణలోని 6283 ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు పొదుపు, ఆర్థిక నిర్వహణ గురించి వివరించనున్నారు. 3142 పాఠశాలల్లో కృత్రిమ మేధ, కోడింగ్‌తో పాటు సైబర్ మసాలా నివారణ అంశాల్లో బోధిస్తారు.

nipuna
Every Wednesday Free Supplement
4 జూన్ 2025
పేజీలు 8

అంతర్జాతీయం

ప్రపంచ వాతావరణ సంస్థ

- 2025 నుంచి 2029 మధ్య రికార్డ్ స్థాయిలో ఉష్ణోగ్రతలు పెరుగుతాయని ప్రపంచ వాతావరణ తాజా నివేదికలో పేర్కొంది. పర్యావరణ పరమైన విపత్తులు కూడా ఎక్కువగా సంభవిస్తాయని వెల్లడించింది.

ఇంటర్‌పోల్

- వీసా కుంభకోణ ఆరోపణలతో శుభం శోకీన్‌కు ఇంటర్‌పోల్ సంస్థ సిల్వర్ నోటీస్‌ను ఇచ్చింది. భారత్ అభ్యర్థన మేరకు ఈ చర్యను తీసుకుంది. శుభం శోకీన్ గతంలో న్యూఢిల్లీలో ఫ్రాన్స్ ఎంబసీలో అధికారిగా విధులు నిర్వహించారు. అక్రమంగా ఆస్తులను కూడబెడితే వాటిని మళ్లీ పొందేందుకు ఇంటర్‌పోల్ సిల్వర్ నోటీస్ ఇస్తుంది. జనవరి 2025లో దీన్ని ప్రవేశపెట్టింది.

తజకిస్థాన్

- హిమనీ నదాల పరిరక్షణ సదస్సును మే 29 నుంచి జూన్ 1 వరకు తజకిస్థాన్‌లో నిర్వహించారు. ప్రపంచంలో 75% మంచినీటి జలవనరులు హిమనీ నదాలపైనే ఆధారపడి ఉన్నందున వాటిని పరిరక్షించుకోవాల్సిన సూచనలను సదస్సులో వివరించారు.

బంగ్లాదేశ్

- బంగ్లాదేశ్ నుంచి భారత్‌కు వచ్చే రెడీమేడ్ దుస్తులను నిలువరించనున్నారు. ల్యాండ్ పోర్ట్‌ల ద్వారా భారత్‌కు రానివ్వరు. కేవలం నవ శేవ, కోల్‌కతా సముద్ర పోర్ట్‌ల గుండా మాత్రమే అనుమతిస్తారు. అసోం, త్రిపుర, మేఘాలయా, మిజోరం, పశ్చిమ బెంగాల్ తదితర మార్గాల గుండా రెడీమేడ్ దుస్తులను బంగ్లాదేశ్ నుంచి రానివ్వరు.

అల్జీరియా

- చైనాలోని షాంఘై కేంద్రంగా పనిచేసే న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్‌లో కొత్త సభ్య దేశంగా అల్జీరియా చేరింది.

జాతీయం

సంప్రదాయ ఔషధాలు

- సంప్రదాయ ఔషధ రంగంలో కలిసి పనిచేసేందుకు భారత్, ప్రపంచ ఆరోగ్య సంస్థ అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఇప్పటికే ఈ సంస్థ గుజరాత్‌లో సంప్రదాయ ఔషధాల అంతర్జాతీయ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది.

తీరరేఖలో పెరుగుదల

- భారత తీర రేఖ పొడవు 11,098.8 కిలోమీటర్లు అని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ తాజాగా నోటిపై చేసింది. గతంలో 7516.6 కిలోమీటర్లుగా పేర్కొన్నారు. అధునాతన సాంకేతికతను వినియోగించి గణించి తీర రేఖ పొడవును సవరించారు. అత్యధిక తీరరేఖ కలిగిన రాష్ట్రంగా గుజరాత్ ఉంది.

విస్టాడోమ్ జంగిల్ సఫారీ

- దేశంలో మొట్టమొదటి విస్టాడోమ్ జంగిల్ సఫారీ రైలు సేవలను ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో అందుబాటులోకి తేనున్నారు. దుద్వా టైగర్ రిజర్వ్, కతనరాయ్ ఘాట్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రం గుండా ఇది ప్రయాణించనుంది. జీవ వైవిధ్య అవగాహనతో పాటు సుస్థిర పర్యాటక రంగ అభివృద్ధికి ఈ రైలు ప్రయాణాన్ని అందుబాటులోకి తేనున్నారు.

భారత్ ఫోర్‌కాస్ట్ సిస్టం

- అత్యధిక రెజల్యూషన్ ఉండే భారత్ ఫోర్‌కాస్ట్ సిస్టంను మే 26న ప్రారంభించారు. పంచాయతీలకు కూడా వాతావరణ సూచనను తెలిపే సాంకేతిక పరిజ్ఞానం ఇది. పుణెలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రోపికల్ మెటీయోరాలజీకి చెందిన అయిదుగురు మహిళా శాస్త్రవేత్తలు దీన్ని రూపొందించారు.

తెలంగాణ

టీజీ ఐపాస్‌కు గుర్తింపు

- సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు గతంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన టీజీ ఐపాస్ (తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ప్రాజెక్ట్ అప్రూవల్ అండ్ సెల్ఫ్ సర్టిఫికేషన్ సిస్టం)ను ఉత్తమ విధానాల్లో ఒకటిగా నీతి ఆయోగ్ గుర్తించింది. 'డిజైనింగ్ ఏ పాలసీ ఫర్ మీడియం ఎంటర్‌ప్రైజెస్' పేరుతో విడుదల చేసిన నివేదికలో దీన్ని ప్రత్యేకంగా ప్రస్తావించింది. ఏక గవాక్ష అనుమతుల వ్యవస్థ, వ్యాపారంలో ఎదురయ్యే సంక్లిష్టతలను ఇది తగ్గిస్తుంది. చట్టబద్ధమైన నిబంధనల అమల్లో స్వీయ ధ్రువీకరణ పత్రాన్ని ఈ పోర్టల్ అనుమతిస్తుంది. తరచూ జరిగే తనిఖీల సంఖ్యను కనిష్ఠ స్థాయికి కుదిస్తుంది. అనుమతులకు గరిష్ఠంగా 15 రోజుల గడువు విధించింది.

రికార్డ్ స్థాయిలో బియ్యం ఉత్పత్తి

- రికార్డ్ స్థాయి బియ్యం ఉత్పత్తితో దేశంలో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని రాష్ట్ర ఆర్థిక గణాంక శాఖ పేర్కొంది. 2024-25లో రికార్డ్ స్థాయిలో పంటల సాగు విస్తీర్ణం, దిగుబడులు పెరిగినట్లు పేర్కొంది. 2023-24లో 168.75 లక్షల టన్నుల బియ్యం ఉత్పత్తి చేసిన తెలంగాణ 2024-25లో దాన్ని అధిగమించి 183.57 లక్షల టన్నులు సాధించింది. తెలంగాణ తర్వాత వరుసగా ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్, పంజాబ్ ఉన్నాయి.

ఐటీడీఏలకు ఇందిరమ్మ ఇళ్లు

- రాష్ట్రంలోని నాలుగు ఐటీడీఏ ప్రాంతాల్లో 22,016 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. ఉట్నూర్ పరిధిలో 12,836, భద్రాచలం పరిధిలో 5024, ఏటూరు నాగారం పరిధిలో 2000, మన్ననూర్ పరిధిలో 2156 ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. రాష్ట్ర రిజర్వ్ కోటా కింద ఈ ఇళ్లను అందిస్తున్నారు. మొత్తం 22,016 ఇళ్లలో ఆదివాసీలకు 13,266 ఇళ్లు ఏజెన్సీలోని ఎస్టీలకు 8750 ఇళ్లను కేటాయించారు.

ఇందిరమ్మ అమృతం

- 'ఆడపిల్లలకు శక్తినిద్దాం.. ఆరోగ్య తెలంగాణను నిర్మిద్దాం' నినాదంతో ప్రత్యేక పోషకాహార పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం రూపొందించింది. కౌమార బాలికల్లో రక్త హీనతను నివారించేందుకు 'ఇందిరమ్మ అమృతం' పేరుతో ఈ పథకాన్ని అమలు చేయనుంది. ఈ కార్యక్రమాన్ని భద్రాద్రి కొత్తగూడెంలో రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మే 29న ప్రారంభించారు. తొలుత ప్రయోగాత్మకంగా భద్రాద్రి కొత్తగూడెం, కుమ్రం భీం ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో 50,269 మంది బాలికలకు ప్రయోజనం చేకూర్చనున్నారు. పోషకాహారం కింద పల్లీలు, చిరుధాన్యాలతో తయారైన చిక్కీలను అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా బాలికలకు ఉచితంగా పంపిణీ చేయనున్నారు. రక్తహీనత అధికంగా నమోదైన మూడు జిల్లాల్లో ఈ ప్రాజెక్ట్‌ను ప్రయోగాత్మకంగా చేపట్టి అనంతరం అవసరమైతే మార్పులు చేసి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తారు.

పబ్లిక్ స్కూళ్లు

- రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా రెండు మండలాల్లో తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు రంగారెడ్డి జిల్లాలోని మంచాల, నాగర్‌కర్నూలు జిల్లాలోని వంగూరులను పైలెట్ మండలాలుగా ఎంపిక చేశారు. టీపీఎస్‌లు సెమీ రెసిడెన్షియల్ విధానంలో పని చేస్తాయి. ఒక్కో టీపీఎస్‌కు రూ. 12 కోట్ల వ్యయం అవుతుందని అంచనా.

గద్దర్ పురస్కారాలు

- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తొలిసారి గద్దర్ పురస్కారాలను ప్రకటించింది. ఉత్తమ చిత్రంగా కల్కి 2898 ఏడీ నిలిచింది. ద్వితీయ స్థానంలో పొట్టేల్, తృతీయ స్థానంలో లక్కీ భాస్కర్ ఉన్నాయి. జాతీయ

సమైక్యత చిత్రంగా కమిటీ కుర్రోళ్లు అవార్డ్ దక్కించుకుంది. ఉత్తమ బాలల చిత్రంగా 35 చిన్న కథ కాదు, ఉత్తమ చారిత్రాత్మక చిత్రంగా రజాకార్ నిలిచింది. కమిటీ కుర్రోళ్లకు దర్శకత్వం వహించిన యదువంశీ ఉత్తమ తొలి చిత్ర దర్శకుడిగా ఎంపికయ్యారు. ఉత్తమ ప్రజాదరణ పొందిన చిత్రంగా 'ఆయ్', ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్, నటిగా నివేదా థామస్, దర్శకుడిగా నాగ్ అశ్విన్ ఎంపికయ్యారు.

యంగ్ ఇండియా పాఠశాలలు

- రాష్ట్రంలోని ప్రతి శాసనసభ నియోజకవర్గానికి ఒకటి చొప్పున యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలలను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్న రాష్ట్ర ప్రభుత్వం తాజాగా మరో 20 పాఠశాలలను మంజూరు చేసింది. ఒక్కోదానికి రూ. 200 కోట్ల చొప్పున మొత్తం రూ. 4 వేల కోట్లు కేటాయించారు.

రోజులు-ప్రాధాన్యం

మే 30

- ఏటా మే 30న హిందీ జర్నలిజం రోజుగా నిర్వహిస్తారు. 1826లో తొలి హిందీ వార్తాపత్రిక ఉదాంత్ మార్తాండ్ ప్రారంభమైంది. దీన్ని జుగల్ కిశోర్ శుక్లా ప్రారంభించారు.

మే 29

- ఏటా మే 29న అంతర్జాతీయ ఎవరెస్ట్ రోజు నిర్వహిస్తారు. 1953లో నేపాల్‌కు చెందిన టెంజింగ్ నార్గే, న్యూజిలాండ్‌కు చెందిన ఎడ్మండ్ హిల్లరీ మే 29న ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించారు. అలాగే మే 29న ఐక్యరాజ్య సమితి శాంతి పరిరక్షక దళాల అంతర్జాతీయ రోజు నిర్వహిస్తారు. 1948లో ఇదే రోజును ఈ సంస్థ 'యునైటెడ్ నేషన్స్ ట్రూస్ సూపర్ విజన్ ఆర్గనైజేషన్' పేరుతో పాలస్తీనాలో మిషన్‌ను ప్రారంభించింది. ఈ ఏడాది ఇతివృత్తం 'శాంతి పరిరక్షణ భవిష్యత్తు (The Future of Peacekeeping)'. ఏటా ఇదే రోజున 'హమ్మర్‌స్కోల్డ్ మెడల్' ప్రకటిస్తారు. ఈ సంవత్సరం దీన్ని భారత్‌కు చెందిన బ్రిగేడియర్ అమితాబ్ ఝా, హవల్దార్ సంజయ్ సింగ్‌లకు లభించింది.

మే 25

- ఏటా మే 25ని ప్రపంచ ఫుట్‌బాల్ రోజుగా నిర్వహిస్తారు.

మే 24

- అంతర్జాతీయ మార్కెటర్ డే గా మే 24న నిర్వహిస్తారు. మార్కెటర్ అనేది పాకిస్థాన్ జాతీయ జంతువు. అలాగే మే 24న దేశంలో కామన్‌వెల్త్ డే గా నిర్వహిస్తారు.

వి. రాజేంద్ర శర్మ
ఫ్యాకల్టీ
9849212411

వార్తల్లో వ్యక్తులు

విశ్వనాథ కార్తికేయ పడకంటి

- ఏడు ఖండాల్లోని అత్యంత ఎత్తయిన పర్వతాలను అధిరోహించిన అత్యంత పిన్న వయస్కుడైన భారతీయుడిగా విశ్వనాథ కార్తికేయ రికార్డ్ సృష్టించాడు. ప్రపంచంలో రెండో అత్యంత చిన్న వయస్కుడు జోర్డాన్ రొమిరో.

రాజకుమారి

- అమెరికా మ్యూజిక్ అవార్డ్‌ను భారతీయ-అమెరికన్ గాయని రాజకుమారి గెలుచుకున్నారు. ఈ అవార్డును పొందిన భారత సంతతికి చెందిన తొలి వ్యక్తి ఆమె. 'అర్కేన్ లీగ్ ఆఫ్ లెజెండ్స్: సీజన్ 2' సౌండ్ ట్రాక్'కు ఆమె ఈ అవార్డును పొందారు.

నిక్కుసర్ డాన్

- రొమేనియా అధ్యక్షుడిగా స్వతంత్ర అభ్యర్థి నిక్కుసర్ డాన్ బాధ్యతలను స్వీకరించారు.

కామి రీటా

- ఎవరెస్ట్ శిఖరాన్ని 31 సార్లు అధిరోహించారు. ఇన్ని ఎక్కువ సార్లు ఈ పర్వతాన్ని ఎవరూ కూడా అధిరోహించలేదు. నేపాల్ దేశానికి చెందిన కామీ రీటాకు ఎవరెస్ట్ మ్యాన్ అనే పేరు ఉంది.

సమీర్ కామత్

- డీఆర్‌డీవో చైర్మన్ సమీర్ కామత్ పదవీ కాలాన్ని 2026, మే 31 వరకు పొడిగిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది.

ఆర్థికం

నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

- భారత్ నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని నీతి ఆయోగ్ సీఈవో సుబ్రమణ్యం తెలిపారు. గతంలో ఈ స్థానంలో జపాన్ ఉంది. రానున్న రెండున్నర లేదా మూడేళ్లలో మూడో స్థానంలో ఉన్న జర్మనీని కూడా భారత్ అధిగమించనుందని వెల్లడించారు.

ఎల్ఐసీ గిన్నిస్ రికార్డ్

- ప్రభుత్వ బీమా రంగ సంస్థ ఎల్ఐసీ కొత్త

గిన్నిస్ రికార్డ్‌ను సృష్టించింది. 2025, జనవరి 20న ఒకే రోజు 5,88,107 బీమా పాలసీలు చేయించడం ద్వారా తొలిసారి ఈ మైలురాయిని చేరిన సంస్థగా సర్టిఫికెట్‌ను గిన్నిస్ నుంచి అందుకుంది.